కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి

జగిత్యాల రూరల్: కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

- గన్నీ బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలి
- కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల రూరల్, అక్టోబర్ 24: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు వసతులు కల్పించాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులకు సూచించారు. మండలంలోని గుల్లపేట, పొరండ్ల గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ధాన్యం తీసుకొచ్చిన రైతుల ఆధార్ కార్డు, పట్టాపాస్ పుస్తకం జిరాక్స్ ప్రతులు తీసుకొని వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. సెంటర్లలో ఆరబోసిన ధాన్యం తేమశాతం పరిశీలించారు. రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని క్లీనింగ్ చేసి కొనుగోలు చేయాలన్నారు. ప్యాడీ క్లీనర్ మిషన్ పనితీరు గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అలాగే, పొరండ్ల గ్రామంలో పల్లెప్రకృతి వనం, డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. పల్లెప్రకృతి వనంలో పిచ్చిమొక్కలను తొలగించి పండ్లు, పూల మొక్కలను పెంచాలని సూచించారు. వైకుంఠదామం ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించాలని, నీటి సదుపాయం కల్పించాలని, టాయ్‌లెట్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి, శానిటేషన్ చేయించాలని కార్యదర్శిని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, అడిషనల్ డీఆర్డీవో మదన్‌మోహన్, డీఎస్‌వో డీఎం, తహసీల్దార్, ఎంపీడీవో, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

జగిత్యాల, అక్టోబర్ 24: జడ్పీ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జడ్పీ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులపై ఆయన సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఎల్ఆర్ఎస్ అప్లికేషన్ డిస్పోజల్ గురించి అధికారులతో కలెక్టర్ సత్యప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జగిత్యాల మున్సిపల్‌లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను ఆదివారంలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మొబైల్ యాప్‌లో ఎల్ఆర్ఎస్‌కు సంబంధించి ఏ విధంగా అప్‌డేట్ చేయాలో వివరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గౌతం రెడ్డి, మండల ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ సర్వే త్వరగా పూర్తి చేయాలి

ధర్మపురి, అక్టోబర్ 24: ఎన్‌హెచ్ 63 నిర్మాణం కోసం చేపడుతున్న భూసేకరణ సర్వే అధికారులు సమన్వయంతో త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ సూచించారు. బుగ్గారం మండలంలో ఆర్ అండ్‌బీ అధికారులు గురువారం చేపట్టిన సర్వేను ఆయన పరిశీలించి, పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్, అక్టోబర్ 24: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో శుక్రవారం నుంచి చేపట్టే అఖిల భారత పశు గణన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను గురువారం కలెక్టర్ సత్యప్రసాద్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఎస్ఎల్ మనోహర్, జిల్లా ఉప పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

బీట్‌లో దినుసుల కొనుగోలు

జగిత్యాల టౌన్, అక్టోబర్ 24: జగిత్యాల మార్కెట్ యార్డులో గురువారం మక్కలు క్వింటాలుకు కనిష్ఠ ధర రూ. 1850, గరిష్ఠ ధర రూ. 2446 చొప్పున పలికినట్లు మార్కెట్ కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు. జేఎస్ఆర్ రకం వరి ధాన్యం రూ. 2502–2502, 1010 రకం రూ. 1821 – 1920 చొప్పున పలికినట్లు వివరించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

జగిత్యాల టవర్ సర్కిల్, అక్టోబర్ 24: రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన నాయిని గంగారాంకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.21,500 ఆర్థిక సాయం మంజూరైంది. పట్టణంలో ఎమ్మెల్సీ ఎల్ రమణ ఆదేశాల మేరకు ఇటిక్యాల మాజీ ఎంపీటీసీ రాజేందర్ గౌడ్ చెక్కు పంపిణీ చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

విధుల్లో చేరిన ఏఈవోలు

జగిత్యాల టౌన్, అక్టోబర్ 24: జిల్లాలో ఐదుగురు ఏఈవోలను ఈ నెల 22న వ్యవసాయ కమిషనర్ సస్పెండ్ చేయగా, దానికి నిరసనగా ఏఈవోలు బుధవారం మూకుమ్మడిగా సెలవు పెట్టి హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. అగ్రికల్చర్ డైరెక్టర్లు ఏఈవోలతో చర్చలు జరిపి సస్పెన్షన్‌ను బుధవారం ఎత్తివేస్తామని హామీ ఇచ్చారు. దీంతో గురువారం ఏఈవోలు యథావిధిగా విధులు నిర్వహించినట్లు ఏఈవోల సంఘం నాయకులు శ్రీనివాస్, గంగాధర్ తెలిపారు.

సభ్యత్వ నమోదు

మేడిపల్లి, అక్టోబర్ 24: మండలంలోని కల్వకోట, వల్లంపల్లి, మాచాపూర్, దమ్మన్నపేట, కాచారం, కొండాపూర్, భీమారం మండలం వెంకట్రావుపేట, రాగోజిపేట, తదితర గ్రామాల్లో గురువారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్‌రావు, నాయకులు దశరథరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మీపతి, హన్మాండ్లు, జలపతి రెడ్డి, ధర్మారెడ్డి, తదితరులున్నారు.

రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు

రాంబద్రునిపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

పెగడపల్లి, అక్టోబర్ 24: కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సూచించారు. పెగడపల్లి మండలం ల్యాగలమర్రి, రాంబద్రునిపల్లి, రాజారాంపల్లి, నామాపూర్, ఐతుపల్లి, మద్దులపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, గన్నీ సంచులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఎం సమత, మాజీ జడ్పీటీసీ రాజేందర్‌రావు, నాయకులు రాములుగౌడ్, శోభారాణి, మల్లారెడ్డి, విష్ణు, రవినాయక్, తిరుపతి, అంజయ్య, శ్రీనివాస్, రాంరెడ్డి, రాజు, కొమురయ్య, అనిల్ గౌడ్, బలరాంరెడ్డి, రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

పోలీసుల శాఖపై అవగాహన కోసమే ఓపెన్ హౌస్

జగిత్యాల: విద్యార్థులతో ఎస్పీ అశోక్‌కుమార్

జగిత్యాల, అక్టోబర్ 24: పోలీసుల విధులు, ప్రజలకు అందిస్తున్న సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికే ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ అశోక్‌కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో గురువారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పోలీసుల విధుల, కేసుల నమోదు, ఆయుధాల పనితీరు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ద్వారా ప్రజలకు దగ్గరవుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీంరావు, డీఎస్పీ రఘుచందర్, ఆర్ఐలు కిరణ్‌కుమార్, రామకృష్ణ, వేణు, ఐటీ కోర్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, రఫిక్ ఖాన్, ఫింగర్ ప్రింట్స్ ఇన్‌స్పెక్టర్ రాజు, ఆర్ఎస్ఐలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల/మల్లాపూర్/కథలాపూర్/ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 24: కోరుట్ల, మల్లాపూర్, కథలాపూర్, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పోలీసుల విధులు, కేసుల నమోదు, తదితర అంశాలపై ఎస్ఐలు శ్రీకాంత్, కిరణ్‌కుమార్, నవీన్‌కుమార్, అనిల్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా విద్యా సంస్థల ప్రిన్సిపాళ్లు, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

క్షయ నిర్ధారణ పరీక్షలు

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 24: మండలంలోని వర్షకొండ, డబ్బ గ్రామాల్లో గురువారం జిల్లా టీబీ కో–ఆర్డినేటర్ హరీశ్, మండల వైద్యాధికారి హరీశ్ ఆధ్వర్యంలో క్షయ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఆంజనేయులు, సీహెచ్‌వో సుల్తానా, హెల్త్ అధికారి కృపాకర్, ఏఎన్ఎం భవాని, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కార్గిల్ చౌక్ శాఖ–20137, కోరుట్ల, జగిత్యాల జిల్లా–505326

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ (3)తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద)

బ్యాంకు నుండి దిగువ రుణగ్రహీత(లు) 1. శ్రీ రాచకొండ దేవరాజం తండ్రి రాజయ్య, 2. శ్రీమతి రాచకొండ లక్ష్మి భర్త దేవరాజం, ఇం.నెం.1-3-376, నంది చౌక్, కోరుట్ల-505326. 3. శ్రీ రాచకొండ ప్రవీణ్ కుమార్ తండ్రి ఆర్. దేవరాజం, ఇం.నెం.16-11-511/డి/151, శ్రీనివాస రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.301, శాలివాహన నగర్, దిల్‌సుఖ్‌నగర్ సమీపాన, అంబర్‌పేట్, హైదరాబాద్-500036, సెల్: 9885486666 పొందిన రుణసదుపాయాల యొక్క అసలు మొత్తం మరియు వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనారని మరియు రుణం నిరర్థక ఆస్తులు (NPA)గా వర్గీకరించబడినవని ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద వారికి నోటీసులు చివరిగా తెలిసిన వారి చిరునామాలకు జారీచేయబడినవి. అయితే, అవి అందజేయబడకుండానే వాపసు వచ్చినందున ఈ బహిరంగ ప్రకటన ద్వారా వారికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/నోటీస్ తేది/ NPA తేది	ఆస్తుల వివరాలు/ఎన్‌ఫోర్స్ చేయు సెక్యూర్డ్ అసెట్ల చిరునామా	బకాయి మొత్తం
	శ్రీ రాచకొండ దేవరాజం తండ్రి రాజయ్య, ఇం.నెం.1-3-376, నంది చౌక్, కోరుట్ల-505326. సెల్: 9866243666, 9885610777. శ్రీమతి రాచకొండ లక్ష్మి భర్త దేవరాజం, ఇం.నెం.1-3-376, నంది చౌక్, కోరుట్ల-505326. శ్రీ రాచకొండ ప్రవీణ్ కుమార్ తండ్రి ఆర్. దేవరాజం, ఇం.నెం.16-11-511/డి/151, శ్రీనివాస రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.301, శాలివాహన నగర్, దిల్‌సుఖ్‌నగర్ సమీపాన, అంబర్‌పేట్, హైదరాబాద్-500036, సెల్: 9885486666. NPA తేది: 03.04.2024 డిమాండ్ నోటీస్ తేది: 04.10.2024 A/c 39009785388	రిజిస్టర్డ్ పార్టిషన్ డీడ్ డాక్యుమెంట్ నం. 4450/2013, ప్రకారం శ్రీ రాచకొండ దేవరాజం తండ్రి రాజయ్య పేరున గల, కోరుట్ల, మున్సిపాలిటీ మరియు మండలం కోరుట్ల, జగిత్యాల జిల్లా, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా కోరుట్ల, రిజిస్ట్రేషన్ జిల్లా మరియు జిల్లా పరషత్ కరీంనగర్ వద్ద గల, 300.00 చ.గజాలు లేదా 250.83 చ.మీటర్లు విస్తీర్ణం, నెం.1-3-376 కలిగిన ఇంటి ఆస్తి యావత్తు, సరిహద్దులు: తూర్పు: 24 అ.వెడల్పు రోడ్, పశ్చిమం: 24 అ.వెడల్పు రోడ్, ఉత్తరం: కొత్త కవిత ఇల్లు ఇం.నెం.1-3-375, దక్షిణం: బైరిన్ నర్సయ్య ఇల్లు ఇం.నెం.1-3-377 మరియు గంగారెడ్డి ఇల్లు ఇం.నెం.1-3-382.	04.10.2024 నాటికి రూ. 41,56,253/- (నలబై ఒక్క లక్షల యాభై ఆరు వేల రెండు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే) మరియు వడ్డీ + చార్జీలు మరియు అనుషంగిక ఖర్చులు

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సర్వీసు కొరకు చర్యలు చేపట్టబడినవి. ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా పైన తెలిపిన రుణగ్రహీత(లు) మరియు/లేదా వారి హామీదారు(లు) (వర్తించినప్పుడు) కోరబడుచున్నారు. లేనిచో సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(4) క్రింద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులు ముగిసిన తరువాత తదుపరి చర్యలు చేపట్టబడతాయి.

తేది: 04.10.2024
ప్రదేశం: కోరుట్ల

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు

కేటీఆర్‌కు ఘన స్వాగతం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు మెట్‌పల్లి పట్టణంలో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. గురువారం రాత్రి ఆదిలాబాద్ నుంచి కరీంనగర్‌కు వెళ్తున్న కేటీఆర్ మెట్‌పల్లిలోని శాస్త్రి చౌరస్తా వద్ద ఆగగా, బీఆర్ఎస్ శ్రేణులు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బయటకు వచ్చిన కేటీఆర్ బీఆర్ఎస్ శ్రేణులకు కరచలనం చేస్తూ వారిని ఉత్సాహపరిచారు. కేటీఆర్ వెంట కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఉన్నారు. -మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 24

ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్య సేవలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

రాయికల్, అక్టోబర్ 24: ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్య సేవలందిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. రాయికల్ ప్రభుత్వ దవాఖానలో గురువారం నిర్వహించిన దవాఖాన అభివృద్ధి కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ, సూపర్ స్పెషాలిటీ దవాఖాన ఏర్పాటుతో నాణ్యమైన వైద్యం అందుబాటులోకి రానుందన్నారు. సాధారణ ప్రసవాల కోసం వైద్యులు కృషి చేయాలన్నారు. అనంతరం 317 జీవో ద్వారా తమకు అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు నర్సింగ్ సిబ్బంది వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు కిష్టంపేట గ్రామంలో జరిగిన పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమాండ్లు, కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, వైస్ చైర్‌పర్సన్ రమాదేవి, వైద్యుడు రామకృష్ణ, మెడికల్ ఆఫీసర్ శశికాంత్ రెడ్డి, రజిత, తహసీల్దార్ ఖయ్యూమ్, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలి

సారంగాపూర్, అక్టోబర్ 24: అసాంఘిక కార్యకలాపాలు నివారించేందుకు ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. బీర్‌పూర్ పోలీస్‌స్టేషన్‌ను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు బేష్‌గా ఉందని అభినందించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ కుమార స్వామి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాగు నీటికి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

పెగడపల్లి, అక్టోబర్ 24: వేసవిలో ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు మిషన్ భగీరథ పథకం ఉమ్మడి జిల్లా సీఈ చంద అమరేంద్ర పేర్కొన్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని వెంగళాయిపేట గ్రామంలో మిషన్ భగీరథ పథకం పనితీరును గురువారం ఆయన పరిశీలించారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, పైప్ లైన్లు, గ్రామ పంచాయతీల్లో తాగు నీటి సరఫరాకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఈఈ రమేశ్, డీఈ మరళి, ఏఈలు లక్ష్మీప్రసన్న, సాయికిరణ్, కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, కిరణ్‌కుమార్, కారోబార్ స్వామి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కోరుట్ల, అక్టోబర్ 24: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు పేర్కొన్నారు. పట్టణంలోని జీఎస్ గార్డెన్‌లో గురువారం ఆయన 72 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు అంజిరెడ్డి, పుష్ప–నర్సయ్య, రాజు, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు గంగాధర్, మండలాధ్యక్షుడు రాజం, నాయకులు మహిపాల్ రెడ్డి, వెంకటేశం గౌడ్, సత్యనారాయణ, నాగభూషణం, అనిల్, పవన్, ప్రభాకర్, మధు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

'విజయవంతం చేయాలి'

కోరుట్ల, అక్టోబర్ 24: జిల్లా కేంద్రంలో ఈనెల 27న మాదిగల ధర్మయుద్ధ మహాసభ నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్‌పల్లి లక్ష్మణ్ తెలిపారు. పట్టణంలో గురువారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. మహాసభకు మాదిగ కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు సతీశ్, సురేశ్, శంకర్, గంగారం, రాజ గంగారం, గంగాధర్, భూమయ్య, చంద్రయ్య, గంగారం, టిల్లు, మున్నా పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మేడిపల్లి, అక్టోబర్ 24: దమ్మన్నపేటకు బండ్ల గంగారాం ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబసభ్యులను గురువారం బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్‌రావు, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు వేర్వేరుగా పరామర్శించారు. భీమారం మండలం రాగోజిపేటకు చెందిన అరిసెల్లి వెంకటేశం ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబసభ్యులను బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్‌రావు పరామర్శించారు. వారి వెంట మాజీ ఎంపీపీ ఇజ్రాయిల్, మాజీ సర్పంచులు సురేశ్, చిట్యాల సురేశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగేశ్వర్‌రావు, తదితరులున్నారు.

బహ్రెయిన్‌లో వేంపేట వాసి ఆత్మహత్య

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 24: వేంపేట గ్రామానికి చెందిన మారంపెల్లి సుధీర్(35) బహ్రెయిన్‌లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. సుధీర్ రెండున్నరేళ్ల క్రితం ఉపాధి కోసం బహ్రెయిన్‌కు వెళ్లాడు. అక్కడ ఓ కంపెనీలో పని చేస్తూ ఉపాధి పొందుతున్నాడు. కాగా, బుధవారం రాత్రి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కాగా, మెట్‌పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు సహకారంతో గల్ఫ్ నుంచి మృతదేహం త్వరగా వచ్చేలా ఏర్పాట్లు చేస్తానని పేర్కొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

కథలాపూర్, అక్టోబర్ 24: చింతకుంట గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు రేకుర్తి కంటి దవాఖాన వైద్యులు కంటి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పిడుగు సంజీవ్‌రెడ్డి, సభ్యులు నాగం భూమయ్య, ఎల్లాల ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పరమేశ్వర్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, జనార్దన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కథలాపూర్, అక్టోబర్ 24: మండల కేంద్రానికి చెందిన చీరం దేవయ్య ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబసభ్యులను గురువారం మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు నాగేశ్వర్ రావు, శంకర్, ఎండీ రఫీ, తదితరులున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కథలాపూర్, అక్టోబర్ 24: మండలంలోని దుంపేట గ్రామానికి చెందిన ఎండీ రషీద్‌కు రూ. 60 వేలు, ఎండీ రహీంకు రూ. 17,500 సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం మంజూరైంది. కాగా, గురువారం లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, నాయకులు ఆకుల సంతోష్, తీగల మధు, చెదలు రమేశ్, శ్రీరాములు, రవి, రాజారెడ్డి, శరత్, సతీశ్, మహేశ్, రాజేశం, శ్రావణ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

27న బాస్కెట్ బాల్ ఎంపిక పోటీలు

జగిత్యాల రూరల్, అక్టోబర్ 24: జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో ఈనెల 27న జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్–14, 17 విభాగాల్లో బాలబాలికలకు పోటీలు ఉంటాయని, ఆసక్తి గల విద్యార్థులు ఉదయం 9 గంటలకు ఎలిజిబిలిటీ సర్టిఫికెట్‌తో రిపోర్ట్ చేయాలన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన సీఎంవో

కోరుట్ల, అక్టోబర్ 24: పట్టణంలోని కల్లూరు రోడ్డులో గల ప్రాథమిక పాఠశాలను గురువారం సీఎంవో మహేశ్ తనిఖీ చేశారు. సీఎం బ్రేక్ ఫాస్ట్‌ను పరిశీలించారు. విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలని సూచించారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయుడు రాజు, ఉపాధ్యాయులు పూర్ణ చందర్, సురేందర్, సురేఖ, ధనలక్ష్మి, సుమలత ఉన్నారు.

పారిశుధ్య కార్మికుడికి తీవ్రగాయాలు

మల్యాల, అక్టోబర్ 24: కొండగట్టు అంజన్న దేవస్థానంలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుడు రేకులషెడ్డుపై నుంచి కింద పడగా తీవ్రగాయాలైనట్లు తెలిసింది. వివరాల్లోకి వెళ్తే.. కొండగట్టుకు వచ్చిన ఓ భక్తురాలి పర్సుతో పాటు విలువైన సామగ్రి ఉన్న సంచిని కోతి ఎత్తుకెళ్లి ఆలయం ఎదుట ఉన్న రేకులషెడ్డుపై పడేసింది. అక్కడే విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికుడు దూడ లక్ష్మణ్ సంచి తీసుకేందుకు రేకులషెడ్డుపైకి ఎక్కాడు. మంచుకు రేకులు తడిసి ఉండగా, లక్ష్మణ్ కాలు జారి కింద పడడంతో తీవ్ర గాయాలైనట్లు తెలిసింది.

పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రం ఏర్పాటు

మల